www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

మీకు జర్నలిజంపై ఆసక్తి ఉందా.. అయితే ఆ అవకాశాన్ని మీకు మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహన ఉంటే చాలు. సమాజహితమే లక్ష్యంగా వేసే తొలిఅడుగే ఈ తొలిఅడుగు దినపత్రిక ముఖ్య ఉద్దేశం. ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు, అవినీతిపై సమర శంఖాన్ని పూరిస్తున్న తొలిఅడుగు దినపత్రికలో పనిచేయుటకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, హైదరబాద్ జిల్లాలు, నియోజకవర్గాలలో పనిచేయుటకు ఇన్‌చార్జిలు మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించవలసిన నెం.

944 0884 331

హైదరాబాద్, అమరావతి | సంపుటి : 01 | సంచిక : 361 | శనివారం | 19 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 08 | వెల: 04

## ఇక పై 50రూ.లకే లిక్కర్..!

# మద్యం ప్రియులకు గుడ్ న్యూస్




**తొలిఅడుగు హైదరాబాద్ :**

తెలంగాణలోని మద్యం ప్రియులకు త్వరలోనే అదిరిపోయే శుభవార్త అందే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోకి కొత్త బ్రాండ్లను ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. మరోవైపు పండ్ల రసం తరహాలో తక్కువ ధరకే మద్యం టెట్రా ప్యాకెట్లను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తులు చేస్తోందనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సామాన్యులను దృష్టిలో ఉంచుకుని రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం రూ. 50కే లిక్కర్ టెట్రా ప్యాకెట్‌ను అందించే యోచనలో ఉన్నట్టు సమాచారం. ఈ ప్యాకెట్లలో 60, 90, 180 మిల్లీలీటర్ల పరిమాణంలో మద్యం ఉండే అవకాశం ఉంది. తక్కువ ధరలో మద్యం అందుబాటులోకి వస్తే సామాన్య ప్రజలకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం.




04

## హైదరాబాద్ కు ముంచుకొస్తున్న నీటి కష్టాలు

తొలిఅడుగు హైదరాబాద్: త్వరలోనే హైదరాబాద్ నగరవాసులను నీటి కష్టాలు వెంటాడనున్నాయా అంటే అవుననే చెప్పాలి. ఇప్పటికే నగరంలోని పలు ప్రాంతాల్లో నీటికష్టాలు మొదలయ్యాయి. ఎప్పుడెప్పుడు నీటి ట్యాంకర్లు వస్తాయా అనే ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే చాలా ప్రాం తాలలో నీటిట్యాంకర్ల డిమాండ్ కూడా భారీగా పెరిగిపోయింది. అయితే కొన్ని ప్రాంతాల వరకు ఇలా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయగలము కాని నగరం మొత్తం నీటి కష్టం మొదలైతే మాత్రం ఆ స్థాయిలో నీటిని అందించడం అంతసులువు కాదనే చెప్పాలి. ఇప్పటికే చాలా చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. జనవరి నుంచి మార్చి నెలాఖరుకే గ్రేటర్ లో భూగర్భ జలాలు 25 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు చేరాయని అధికారులు వెల్లడించారు. ఈ సారి మార్చి మొదటి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా కూడా భానుడు తన ప్రతాపాన్ని చూపడం మొదలు పెట్టాడు. ఈ నేపథ్యంలో నగరంలో కూడా మార్చి, ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోయ్యాయి. దీంతో నగరంలో నీటి వినియోగం కూడా



04

# రంగు పడితే

## అక్రమం సక్రమం అయితదా..?



- శ్రీరామనగర్ లో అనుమతులకు మించిన అంతస్థులు
- కళ్ళుండి కబోధుల్లా నటిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- వారికి వచ్చే జీతం కంటే.. అక్రమ సంపాదనే అధికం..
- నిర్మాణదారునికి ఏలా కట్టాలో సలహాలిస్తున్న అధికారులు.

శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేకంగా ఆక్రమార్జనమీదే శ్రద్ద పెట్టరానిపిస్తున్నది. అక్రమ నిర్మాణాలపై ఎన్ని పిర్యాదులోచ్చిన ఇదిగో అదిగో అని కాలయాపన చేస్తున్నారు తప్ప ఆ అక్రమాలపై చర్యలు శూన్యం. సర్కిల్ పరిధిలోని అనుమతులు లేని నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. అయినా అధికారులు నామమాత్రపు చర్యలతో మమ అనిపి స్తుండడంతో అక్రమ నిర్మాణ దారులు రెచ్చిపోతున్నారు. అన్నీ తెలిసినా ఎందుకో పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.




04

### రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ



02

తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ (ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది.

### గ్రూప్ 1 పరీక్షలు మళ్లీ నిర్వహించాలి
### ఎమ్మెల్సీ కవిత డిమాండ్



02

తొలిఅడుగు హైదరాబాద్: గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దుచేసి పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. . ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గ్రూప్-1 నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టి వేయబడ్డాయని చెప్పారు.

### కిషన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు బీజేపీ శ్రేణుల ఆగ్రహం



02

* బహిరంగ క్షమాపణ చెప్పాలి
* అంబర్‌పేట తిలక్‌నగర్ చౌరస్తాలో ఆందోళన
* అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మ దహనం
* ఆ మాటలను ఉపసంహరించుకోవాలి

### హైదరాబాద్‌లో మళ్లీ వర్షం.. పలు చోట్ల ట్రాఫిక్ జామ్



02

తొలిఅడుగు హైదరాబాద్: హైదరాబాద్‌లోనూ పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. భారీ వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్ హోల్స్ పొంగిపొర్లుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఐటీ కారిడార్‌లో భారీగా

### భగవద్గీతకు యునెస్కో గుర్తింపు
### పవన్ కల్యాణ్ హర్షం



03

తొలిఅడుగు వెలగపూడి : భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని

### కసిరెడ్డిది క్రిమినల్ మైండే
### స్పష్టం చేసిన విజసాయి రెడ్డి

తొలిఅడుగు విజయవాడ : లిక్కర్ స్కామ్ లో కీలక నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖరరెడ్డిది క్రిమినల్ మైండ్ అని తేల్చి చెప్పారు వైసిపి మాజీ నెంబర్ టు విజయసాయి రెడ్డి. కాగా, లిక్కర్ స్కాం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని ప్రశ్నించారు సిట్ అధికారులు.. దాదాపు 3 గంటల



03

### 100 కేసులు పెట్టినా భయపడను భూమన కరుణాకర్ రెడ్డి



03

తొలిఅడుగు తిరుపతి : టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు చనిపోయాయని అసత్య ప్రచారం చేశారంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. బీజేపీ నేత, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు.

### బెట్టింగ్ యాప్‌లపై ఉక్కుపాదం మోపుతాం: మంత్రి లోకేష్



03

తొలిఅడుగు : ఇటీవలి కాలంలో బెట్టింగ్ యాప్స్ గురించి బాగా వినిపిస్తోంది. దీనిపై తనకు ట్విట్టర్లో వచ్చిన మెసేజ్ మీద మంత్రి నారా లోకేష్ రియాక్టయ్యారు. మొత్తం దేశానికే ఆదర్శప్రాయంగా ఉండేలా చర్యలుంటాయనిఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు

# రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ

మొదటి పేజీ తరువాయి

తొలిఅడుగు డెస్క్: ఒప్పందం ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటు పవర్ ట్రాన్స్ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కు రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ, ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనుంది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, టీటీడీఐ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హిరోషి ఫురుటా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరివర్తనలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందని అన్నారు. పరిశ్రమల భాగస్వామ్యాలు, వ్యూహాత్మక సహకారాలతో అన్ని రంగాల్లో ప్రపంచ పెట్టుబడి దారులను ఆకర్షిస్తోందని అన్నారు. కొత్త పెట్టుబడులకు తోషిబా చేసుకున్న ఒప్పందం పారిశ్రామిక రంగంలో కొత్త ఉత్సాహమిస్తుందని అన్నారు. టీటీడీఐ చైర్మన్ హిరోషి ఫురుటా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు తమను ఆకట్టుకున్నాయన్నారు. కొత్త ఆవిష్కరణల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత తెలంగాణను పెట్టుబడుల గమస్యానంగా మార్చుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఉత్సాహంతో ఉన్నట్లు చెప్పారు.



# గ్రూప్ 1 పరీక్షలు మళ్లీ నిర్వహించాలి

## ఎమ్మెల్సీ కవిత డిమాండ్



మొదటి పేజీ తరువాయి

తొలిఅడుగు హైదరాబాద్: గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దుచేసి పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. . ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గ్రూప్-1 నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టి వేయబడ్డాయని చెప్పారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీ లోపించిందని విమర్శించారు. యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడడం ఆక్షేపనీయమన్నారు. గ్రూప్ -1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో అనేక సందేహాలున్నాయని చెప్పారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్ నెంబర్ల కేటాయింపుతో గందరగోళం నెలకొందన్నారు.జవాబు పత్రాల మూల్యాంకనంపైనా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని వెల్లడించారు. అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళన ధర్మబద్ధమని హైకోర్టు కూడా గుర్తించి నియామకాల ప్రక్రియకు బ్రేకులు వేసిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యమనే విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలన్నారు

# కిషన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు బీజేపీ శ్రేణుల ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

తొలిఅడుగు హైదరాబాద్: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపైబీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం అంబర్‌పేట తిలక్ నగర్ చౌరస్తాలో బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఓ నిరసన కార్యక్రమంలో అంజన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించారని సంగతి విదితమే. దీనికి నిరసనగా బీజేపీ అంబర్‌పేట నియోజకవర్గం నాయకుల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు.

### ఆ మాటలను ఉపసంహరించుకోవాలి

ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. అంజన్ కుమార్ యాదవ్ వెంటనే తాను మాట్లాడిన అసభ్య పదజాలలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ మాటలను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్ గౌడ్, కార్పొరేటర్ వై. అమృత, నందకిషోర్ యాదవ్, వినోద్ యాదవ్, శ్యామ్ రాజు, మధు యాదవ్, యశ్వంత్, ఎంబీ కిషోర్, ప్రశాంత్ జోషి, వనం రమేష్, బల్వీర్, మైలారం రాజు, నాగభూషణ చారి, జ్యోతి, లక్ష్మణ్, సురేష్ యాదవ్, ప్రవీణ్, భాస్కర్ యాదవ్, క్షీర్ సాగర్, అరవింద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంఘ భవనం, గోదాము ప్రారంభోత్సవం

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి, ఏప్రిల్ 18 :వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నూతన సంఘ భవనం మరియు గోదాము ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు,పొనుగోటి శ్రీనివాస్ గారు మరియు మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు.*ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నూతన సంఘ భవనం మరియు గోదాము ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని, వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,తాలు తప్ప పేరిట ఎటువంటి కటింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని,గత ప్రభుత్వంలో పాలకులు రైతుల గురించి కనీసం పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పూర్తిగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో వడ్ల కొనుగోళ్ళు కొనసాగించడం జరుగుతుందని,ఎవరికైనా 2 లక్షల రూపాయలు రుణ మాఫీ కాలేదో వారు అధైర్య పడాల్సిన అవసరం లేదని,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేస్తామని,అదే విధంగా అర్హులైన పేదవారికె ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో మళ్లీ వర్షం.. పలు చోట్ల ట్రాఫిక్ జామ్

మొదటి పేజీ తరువాయి

తొలిఅడుగు హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మధ్యాహ్నం వరకు తీవ్ర ఎండ ఉండగా సాయంత్రం కల్లా పూర్తిగా మారిపోయింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం మొదలైంది. సిద్దిపేట జిల్లా, కామారెడ్డి జిల్లా, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలో కుండపోత వర్షం కురుస్తోంది. వర్షం కారణంగా అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి ముద్దాయింది. వరి, మామిడి నేలకొరిగాయి. కామారెడ్డి జిల్లా ఇస్రోజవాడి గ్రామంలో పిడుగుపాటుతో 40 గొర్రెలు మృతి చెందాయి. సుమారు 5 లక్షల వరకు ఆస్తి నష్టం కలిగింది. అటు సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోనూ పిడుగుపడి గుడిసె కనకయ్యకు చెందిన రెండు పాడి గేదెలు మృతి చెందాయి. ఇలా భారీ వర్షం రైతుల్లో తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది. ఈ మేరకు తెలంగాణలోని కొన్ని జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.



# ఏప్రిల్ 27న ప్రభంజనం సృష్టిస్తాం

**రజతోత్సవ సభకు రావాలని - వాల్ రైటింగ్స్శేరిలింగంపల్లిలోని పలు ప్రాంతాల్లో సభపై ప్రచారం - వాల్ రైటింగ్స్ కు రంగులు అద్దిన రవీందర్ యాదవ్ - కేసీఆర్ రాక కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు - భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

తొలిఅడుగు, శేరిలింగంపల్లి, ఏప్రిల్ 18 : భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అత్యంత ఘనంగా జరగబోయే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఛలో వరంగల్.. జై కేసీఆర్ అంటూ రాసిన వాల్ రైటింగ్స్ లో స్వయంగా పాల్గొని రాశారు. రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ప్రతిఒక్కరిని కోరుతున్నానని వెల్లడించారు. తెలంగాణ కోసం నిరంతరం పోరాడే పార్టీగా భారాసకు ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావన్నారు. బంగారు తెలంగాణను నాశనం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసే నిరంకుశ పాలనపై భారాస పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 27న నిర్వహించబోయే సభతో ప్రభంజనం సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ జనంలోకి రాక కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. అధికారంలో భారాస లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తెలంగాణ ప్రజల కోసం అనునిత్యం ఆలోచించే పార్టీ భారాస మాత్రమేనన్నారు. జాతీయ పార్టీలకు తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉండదని వెల్లడించారు. తెలంగాణ కోసం ఏర్పడిన భారాస రజతోత్సవ సభను విజయవంతం చేసి.. కాంగ్రెస్ పై పోరుబాటకు సిద్ధం కావాలని రవీందర్ యాదవ్ పిలుపు నిచ్చారు.







# నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి, ఏప్రిల్ 18 :ధర్మపురి పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణ సంఘంలో ప్రజల సౌకర్యార్థం మంథని సీతారామ సేవసదన్ వారి సౌజన్యంతో బ్రాహ్మణ సంఘ గాయత్రి నిత్య అన్నదాన సత్రం అన్నపూర్ణ సేవాసమితి నిర్వహణలో నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు.*ఈ సందర్భంగా మంథని సీతారామ సేవసదన్ వారి సౌజన్యంతో బ్రాహ్మణ సంఘ గాయత్రి నిత్య అన్నదాన సత్రం అన్నపూర్ణ సేవాసమితి నిర్వహణలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని,వారు చేస్తున్న సేవలను అభినందిస్తున్నామని,అధికారులు మరియు ప్రజల సహకారంతో ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగిందని,ఆలయ అర్చకులు,అధికారుల సూచనల మేరకు స్వామి వారి కళ్యాణాన్ని మొదటి సారి బయట నిర్వహించడం జరిగిందనీ,గోదావరిలో సివరాజ్ నీరు కలవకుండా సివరెజ్ ప్లాంట్ ఏర్పాటుకు కూడా అన్ని చర్యలు తీసుకుంటామని,ధర్మపురి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాలుడు అదృశ్యం

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి, ఏప్రిల్ 18 :గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన చిట్యాల గణేష్ s/o నారాయణ , 19 సంవత్సరాల యువకుడు నిన్నటి నుండి కనిపించడం లేదు. ఆచూకీ తెలిసిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సమాచారం అందించ గలరు.ఎస్సై గొల్లపల్లి : 8712656826సీఐ ధర్మపురి : 8712656817కుటుంబ సభ్యులు : 8106403650, 9515830425



# కసిరెడ్డిది క్రిమినల్ మైండే
## స్పష్టం చేసిన విజసాయి రెడ్డి

మొదటి పేజీ తరువాయి

తొలిఅడుగు విజయవాడ – లిక్కర్ స్కామ్ లో కీలక నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖరరెడ్డిది క్రిమినల్ మైండ్ అని తేల్చి చెప్పారు వైసిపి మాజీ నెంబర్ టు విజయసాయి రెడ్డి. కాగా, లిక్కర్ స్కాం కేసులో మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని ప్రశ్నించారు సిట్ అధికారులు.. దాదాపు 3 గంటల పాటు విజయసాయి రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించింది సిట్.. లిక్కర్ స్కాంలో సాక్షిగా హాజరుకావాలని విజయసాయిరెడ్డి గతంలో నోటీసులు జారీ చేసింది సిట్.. దీంతో, విజయవాడ సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు.. అయితే, కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అలియాస్ రాజ్ కసిరెడ్డి.. ఈ స్కామ్‌లో కీలక సూత్రధారి అని విజయసాయిరెడ్డి సిట్ బృందానికి తెలిపారట.. మొత్తం ఆరుగురు సభ్యుల బృందం విజయసాయిరెడ్డిని ప్రశ్నించింది.. రూ.40 కోట్లు గానీ, 60 కోట్ల రూపాయలు గానీ.. ఎలా వాడుకున్నారు..? అని ప్రశ్నించగా.. నేను లోన్ మాత్రం ఇప్పించాను.. కానీ, ఆ ఫండ్స్ ఎలా వాడుకున్నారు.. ఎలా రీఫండ్ చేశారు అనేది మాత్రం రాజ్ కసిరెడ్డి మాత్రమే చెప్పగలరని చెప్పారు సాయిరెడ్డి.. సిట్ విచారణకు సాక్షిగా రావాలని నన్ను పిలిచారని తెలిపారు విజయసాయిరెడ్డి.. 4 అంశాలకు సంబంధించి సిట్ అధికారులు ప్రశ్నించారు.. మొదటిగా హైదరాబాద్‌లో జర్నలిస్టు కాలనీలో నా నివాసంలో మీటింగ్ జరిగిందా అని అడిగారు.. విజయవాడ లో వున్న నా నివాసంలో మరో మీటింగ్ జరిగిందా అని అడిగారు.. ఈ మీటింగ్ ల లో ఎవరెవరు హాజరు అయ్యారు అని అడిగారు.. నిజమే మీటింగ్ లు జరిగాయి అని వారికి స్పష్టం చేశాను.. వాసుదేవరెడ్డి, సత్య ప్రసాద్, ఎంపీ మిథున్ రెడ్డి, సజ్జల శ్రీధర్ తో పాటు పలువురు హాజరు అయ్యారు అని చెప్పాను.. ఆ సమావేశం లో లిక్కర్ పాలసీ గురించి మాట్లాడారు.. సత్య ప్రసాద్, వాసు దేవరెడ్డిలు నేను కిక్ బాగ్స్ గురించి మాట్లాడను అని చెప్పారు అన్నారు.. కిక్ బ్యాగ్స్ రాజ్ కసిరెడ్డి కలెక్ట్ చేసారు ఎవరికి పంపారు అని అడిగారు.. అయితే కిక్ బ్యాక్ లు ఎవ్వారికి ఇచ్చారు అని చెప్పగలను అన్నారు సాయిరెడ్డి.. అదాన్, డిస్టలరీస్ కు 60 కోట్లు డీ కార్ట్ కంపెనీ కు 40 కోట్లు ఇప్పించారా అని అడిగారు.. 12 శాతం ఇంట్రెస్ట్ తో ఇప్పించాను.. దీనికి ఉన్నతమైన పదవులు వున్నవారు ఎవ్వరైనా వారికి డబ్బులు ఇప్పించాలి అని చేప్పరా అని అడిగారు.. లేదు నేనే ఇప్పించను అని చెప్పాను అని సమాధానం ఇచ్చినట్టు సాయిరెడ్డి తెలిపారు..60 కోట్లు కు 12 శాతం వడ్డీ చెల్లించారు.. 40 కోట్లు అసలు ఇంకా ఇవ్వలేదు డిస్ప్యూట్ లో వుంది అని చెప్పాను.. ఒరిస్సా నుండి లిక్కర్ ను ఒరిస్సా రాష్ట్రం నుండి తెచ్చి డ్యూటీ ఫ్రీ చేసి అమ్మరా అని అడిగారు.. రాజ్ కసిరెడ్డి కొన్ని కంపెనీలను లీజ్ కు తీసుకొని కొత్త బ్రాండ్ ఫ్లోట్ చేశారా? అని అడిగారు.. నా కున్న సమాచారం ప్రకారం ఆయనకు రేపు రమ్మని నోటీసు ఇచ్చారు.. మిథున్ రెడ్డిని మీరే అడగండి అని సూచించారు.. రాజ్ కాసిరెడ్డిని అప్‌స్కాండ్ అయ్యాడు.. ఆయన్ను తెచ్చి ఆ ప్రశ్నలు అడగండి అని మీడియాకు సూచించారు. ఈ లిక్కర్ స్కామ్ లో బిగ్ బాస్ ఎవరో తనకు తెలియదని చెప్పారు.



# భగవద్గీతకు యునెస్కో గుర్తింపు
## పవన్ కల్యాణ్ హర్షం



మొదటి పేజీ తరువాయి

తొలిఅడుగు వెలగపూడి : భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. భారతీయ కీర్తి ప్రతిష్ఠలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.




# 100 కేసులు పెట్టినా భయపడను
## భూమన కరుణాకర్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

తొలిఅడుగు తిరుపతి :టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు చనిపోయాయని అసత్య ప్రచారం చేశారంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. బీజేపీ నేత, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో భూమన మాట్లాడుతూ... ఒక్క కేసు కాదు, ఇలాంటివి మరో 100 కేసులు పెట్టుకున్నా తాను భయపడనని అన్నారు. వ్యక్తిగత దాడులు, వ్యక్తిత్వ హననాలు చేస్తే భయపడతాం అనుకుంటే అది మీ భ్రమ మాత్రమేనని చెప్పారు. మీ తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటానని... ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మీరు పెట్టే కేసుల వల్ల తాను ధర్మం వైపు నిలబడక పోవడం అనేది జరగదని భూమన అన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేశానని... ఏ తప్పు జరిగినా తాను నిలదీస్తూనే ఉంటానని చెప్పారు. తప్పుడు హామీలు ఇచ్చి మీరు అధికారంలోకి వచ్చారని... 10 నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని అన్నారు. మీ పాలనలో జరిగే తప్పులను ప్రశ్నించకపోతే అది పాపం అవుతుందని వ్యాఖ్యానించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని మీరు చేస్తున్న రాజకీయాలను హిందువులు, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.



# బెట్టింగ్ యాప్‌లపై ఉక్కుపాదం మోపుతాం
## మంత్రి లోకేష్

మొదటి పేజీ తరువాయి

తొలిఅడుగు వెలగపూడి : బెట్టింగ్ యాప్‌లపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా రియాక్టయ్యారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేధానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని, బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇటువంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. "బెట్టింగ్ యాప్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయి. జూదానికి బానిసైన యువత నిరాశలోకి నెట్టబడుతున్నారని నేను వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నాను. ఇది ఆపాలి. దీర్ఘకాలిక పరిష్కారం ఏమిటంటే నిరంతర అవగాహన, ఇంకా.. బెట్టింగ్ యాప్‌లపై కఠినంగా వ్యవహరించడం. మొత్తం దేశానికే ఒక ఉదాహరణగా నిలిచే సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానంపై కృషి చేస్తున్నాం. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తాము." అని సదరు పోస్టులో లోకేష్ చెప్పారు.




# ఇందిరమ్మలో అక్రమాలు.. భద్రాచలం బిల్ కలెక్టర్ పై వేటు !

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకంలో అవకతవకలకు పాల్పడే ఎలాంటి వారినైనా ఉపేక్షించే లేదని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరగకుండానే, పూర్తయిందని తప్పుడు సమాచారాన్ని అప్లోడ్ చేసిన బిల్ కలెక్టర్ జగదీష్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఈ మేరకు బిల్ కలెక్టర్ జగదీష్ ను విధుల నుండి తొలగిస్తూ జిల్లా పంచాయతీ అధికారి నేడు ఆదేశాలు జారీ చేశారు.భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 18 మంది లబ్ధిదారులు బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేశారనే తప్పుడు సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేశారని, దీనిపై సంబంధిత బిల్ కలెక్టర్ కు మెమో జారీ చేయగా పొరపాటున ఈ సమాచారాన్ని అప్లోడ్ చేయడం అయిందని సంజాయిషీ ఇవ్వడంతో ఆ బిల్ కలెక్టర్ ను ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు జిల్లా పంచాయతీ అధికారి వెల్లడించారు.

కాగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి విధుల నిర్వహణలో ఏ విధమైన అలసత్వం వహించే ఎంతటి వారినైనా సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



# ఇకపై రూ.50కే లిక్కర్..!

## తెలంగాణ మద్యంప్రియులకు సూపర్ గుడ్‌న్యూస్..

మొదటి పేజీ తరువాయి

తొలిఅడుగు, హైదరాబాద్ :తెలంగాణలోని మద్యం ప్రియులకు త్వరలోనే అదిరిపోయే శుభవార్త అందే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోకి కొత్త బ్రాండ్లను ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. మరోవైపు పండ్ల రసం తరహాలో తక్కువ ధరకే మద్యం టెట్రా ప్యాకెట్లను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తులు చేస్తోందనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సామాన్యులను దృష్టిలో ఉంచుకుని రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం రూ. 50కే లిక్కర్ టెట్రా ప్యాకెట్‌ను అందించే యోచనలో ఉన్నట్టు సమాచారం. ఈ ప్యాకెట్లలో 60, 90, 180 మిల్లీలీటర్ల పరిమాణంలో మద్యం ఉండే అవకాశం ఉంది. తక్కువ ధరలో మద్యం అందుబాటులోకి వస్తే సామాన్య ప్రజలకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం.ఇప్పటికే కాంగ్రెస్ పాలిస్తున్న పొరుగు రాష్ట్రం కర్ణాటకలో టెట్రా ప్యాకెట్లలో మద్యం విక్రయాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ విధానం అక్కడ మంచి ఫలితాలు ఇవ్వడంతో తెలంగాణ ప్రభుత్వం కూడా ఇదే తరహా విధానాన్ని ఇక్కడ అమలు చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ విధానం తెలంగాణలో అమలైతే, నిస్సందేహంగా మద్యం ప్రియులకు ఇది సూపర్ గుడ్ న్యూస్ కానుంది.ప్రభుత్వం ఈ విషయంపై లోతుగా చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఇటీవల బీర్ల ధరలను పెంచిన రేవంత్ రెడ్డి సర్కార్.. త్వరలోనే మద్యం ధరలను కూడా పెంచేందుకు ప్రయత్నాలు చేస్తోందనే వార్తలు వినిపిస్తున్నాయి. దాదాపు 10 శాతం వరకు లిక్కర్ ధరలు పెరిగే అవకాశం ఉందని గత కొన్ని రోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వేసవి కాలం ముగిసిన తర్వాత ఈ ధరలు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, దీనిపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.మొత్తానికి, తక్కువ ధరకే టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి వస్తే ఒకవైపు సామాన్యులకు మేలు జరుగుతుంది. అయితే, మరోవైపు మద్యం ధరల పెంపుదల వార్తలు వినియోగదారులను కలవరపెడుతున్నాయి. ప్రభుత్వం ఈ రెండు అంశాలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.




# హైదరాబాద్ కు ముంచుకొస్తున్న నీటి కష్టాలు

మొదటి పేజీ తరువాయి

భారీ స్థాయిలో పెరిగిపోయిందని అధికారులు చెబుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నగరం విస్తరణ కూడా పెరగడంతో పాటు జనాభా కూడా అదే స్థాయిలో పెరుగు తుండడంతో నీటి వినియోగం కూడా గణణీయంగా పెరుగుతూ వస్తుంది. ఏప్రిల్ మధ్యలోనే పరిస్థితి ఇలా వుంటే వచ్చే మే నెలలో ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశాలు వున్నట్లు వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మే చివరి నాటికి ప్రమాదకర స్థాయిలో నీటి నిల్వలు మరింత పడిపోతాయని భూగర్భశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చే నెలలో ఎండలు మరింత ముదిరే ప్రమాదం ఉన్నందున ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది జనవరితో పోలిస్తే ఈ ఏడాది జనవరిలో చాలా వరకు భూగర్భ జలాలు అడుగంటినట్లు అధికారులు గుర్తించారు. కూకట్పల్లి ప్రాంతంలో అత్యధికంగా 25.9 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు వెళ్లినట్లు అధికారులు అంచనా వేశారు. మరోవైపు కూకట్పల్లి జోన్లో భారీ భవనాల నిర్మాణం వల్ల నీటి లభ్యత తగ్గిపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మే చివరినాటికి ఇక్కడ పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉండే అవకాశం ఉందని భూగర్భజల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే చాలా ప్రాంతాల్లో భవనాల నిర్మాణాలు కోసం కూడా ప్రభుత్వం సరఫరా చేసే తాగునీటిని వినియోగించడం కారణంగా కూడా ఈ నీటి ఏర్పడుతుందని అధికారులు అంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వం తాగునీటి వినియోగంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఎక్కడైన తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదేశాలు జారీ చేయడం జరిగింది. అదిశగా జీహెచ్ఎంసీ అధికారులు కూడా చర్యలు చేపటడంతో పాటు ఎక్కడైన తాగునీటి సరఫరా చేసే కళాయిలకు మోటర్లు బిగిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని కూడా హెచచ్చరించారు. అయినా కొంతమంది మాత్రం తమ పద్ధతులు మర్చుకోకపోవడంతో అధికారులు ఇప్పటికే పలు ప్రాంతాల్లో తనిఖీలు చేస్తూ కోరఢా ఝుళిపిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు 53 ప్రదేశాల్లో భూగర్భ జలాల వివరాలను తెలంగాణ ప్రభుత్వ భూగర్భజల వనరుల శాఖ విశ్లేషించింది. ఈ విశ్లేషణలో గతేడాది జనవరి కంటే ఈ ఏడాది జనవరిలో భూగర్భ జల మట్టాలు 1.33 మీటర్లు తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా 53 ప్రాంతాల్లో విశ్లేషించగా 33 ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గాయి. 2024 జనవరి కంటే జలాలు అడుగంటిపోగా మరో 20 ప్రాంతాల్లో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు. 2024 డిసెంబరు ఈ ఏడాది జనవరి చివరి నాటికి హైదరాబాద్ నగరంలో 0.58 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గినట్లు గుర్తించారు. మరోవైపు ఎర్రగడ్డ, యాప్రాల్, ఫతేనగర్, దూలపల్లి, శంబీపూర్, చెంగిచెర్ల, చాంద్రాయణగుట్ట, మేడిపల్లి, హస్మత్పేట, గుండ్ల పోచంపల్లి, ఉప్పల్, పటాన్ చెరు, రామచంద్రాపురం, మేడిపల్లి, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్లో 10 మీటర్లు కంటే ఎక్కువ లోతున భూగర్భ జలాలు పడిపోయినట్లు తెలిపారు. ప్రతీ




# రంగు పడితే?

## అక్రమం సక్రమం అయితదా..

మొదటి పేజీ తరువాయి

తొలి అడుగు,శేరిలింగంపల్లి, ఏప్రిల్ 18: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎక్కడా ఎటువంటి అక్రమాలు లేకుండా, అక్రమ నిర్మాణాలు జరగకుండా ఓ వైపు చర్యలు చేపడితే మరో వైపు అక్రమ నిర్మాణదారులు యదేచ్ఛగా నిర్మాణాలు సాగిస్తున్నారు. దీంతో ప్రభుత్వం చేయాలనుకుంటున్న లక్ష్యం నెరవేరడం లేదు. గతంలో ఎన్ని విమర్శలు వచ్చినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసి అక్రమణలను కూల్చే చర్యలు చేపట్టింది. అటువంటి కార్యక్రమాలు ఓ వైపు సాగుతుంటే మరో వైపు అక్రమ నిర్మాణాలు అంతకు అంతా పెరిగిపోతూనే ఉన్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు యదేచ్ఛగా తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కళ్ల ముందు అక్రమ నిర్మాణాలు ఎన్ని రూపుదిద్దుకుంటున్నా అవేమి వారికి పట్టడం లేదు. యదేచ్ఛగా పనులు సాగిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు శేరిలింగంపల్లి అడ్డాగా మారింది.

**వారికి వచ్చే జీతం కంటే.. అక్రమ సంపాదనే అధికం..**

శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేకంగా ఆక్రమార్జనమీదే శ్రద్ధ పెట్టరానిపిస్తున్నది. అక్రమ నిర్మాణాలపై ఎన్ని పిర్యాదులొచ్చిన ఇదిగో అదిగో అని కాలయాపన చేస్తున్నారు తప్ప ఆ అక్రమాలను అరికట్టే పరిస్థితి అయితే కనపడటం లేదు. సర్కిల్ పరిధిలోని అనుమతులు లేని నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. అన్నీ తెలిసినా ఎందుకో పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సర్కిల్ 20 అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది అనడంలో ఎలాంటి సందేహామెలేదు. ఇక్కడ అడుగడుగున అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తాయి. అందుకు కారణం ఇక్కడి అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులే అంటున్నారు స్థానిక ప్రజలు. అందులోభాగంగా అక్రమ భవన నిర్మాణదారులతో స్థానిక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ములాఖత్ అయి మాకెంత ఇస్తావ్ ..? నువ్వు ఎంత కట్టుకుంటవ్...? అనేదానికి ఈ కట్టడం నిదర్శనం అని గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణదారులు ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నరనీ సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడి కొంతమంది అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులకు ప్రభుత్వం నుండి వచ్చే జీతం కంటే అక్రమ సంపాదనకి అలవాటుపడ్డారు అని అంటున్నారు.




**కళ్ళుండి కబోధుల్లా నటిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

దానికి నిలువెత్తు నిదర్శనమే శ్రీరామ నగర్ ఎ, బి మరియు సి లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు. బి బ్లాక్ లోని ప్లాట్ నెంబర్ 266 మరియు 269 అదే కాలనీ లో ఏ బ్లాక్ లో మెయిన్ రోడ్డు కు అనుకుని ప్లాట్ నెంబర్ 19,20 లో ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ భవనాన్ని కడుతున్నా పలుమార్లు పిర్యాదులు వచ్చిన ఇదిగో వెళ్తున్నాం, నోటీసులు ఇచ్చాం అంటూ కాలయాపన చేస్తున్నారు. తప్ప చర్యలు మాత్రం కనపడటంలేదు. కేవలం జీ ప్లస్ 2 అనుమతులతో ఏకంగా 7 అంతస్తులు కడుతున్న కళ్ళుండి కబోధుల్లా నటిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు. బిల్డర్లకు ఏలా కట్టాలి అనేది కూడా అధికారులే సలహాలు ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇక్కడ నిర్మిస్తున్న ఏ నిర్మాణానికి లోపల పనులు మొదలు కూడా కావు కానీ బయట మాత్రం కొత్త సినిమా హీరో లా రంగు దిద్దుకుంటున్నాయి.




ఇలాంటి అక్రమాలకు అధికారులపై ప్రతిరోజు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నా, పలు వార్తాపత్రికల్లో, వార్తా కథనాలు వెలువడుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎటుచూసిన భారీ అక్రమ, బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకి ఎలా అనుమతులు ఇస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా. ఇలాంటీ నిర్మాణాల పై క్షేత్రస్తాయిలో పరిశీలించి ఈ అక్రమాలపై చర్యలు తీసుకొని జి హెచ్ యమ్ సి అదాయానికి గండి పడకుండా చూడాలని ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై, వాటికి సహకరిస్తున్న టౌనప్లానింగ్ అధికారుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలుకోరుతున్నారు.




ఇప్పటికే పలు ప్రాంతాల్లో వ్యక్తిగతంగా లేదా కాలనీవాసులు ఉమ్మడిగా బోర్లు వేసుకుంటున్న దాని వల్ల ఎలాంటి ఫలితం లేకుండా పోతుంది. భూగర్భ జలాలు ఇప్పటికే పడిపోవడంతో వారు చేస్తున్న ప్రయత్నాలు అన్ని కూడా వృద్దా ప్రయాసాలు అవుతున్నాయి. ముఖ్యంగా అపార్ట్మెంట్లలో వున్న వారి కష్టాలు మరింత రెట్టింపు అయ్యాయనే చెప్పాలి. అటు ట్యాంకర్ల ద్వారా అందించే నీరు కూడా వారు అచితూచి ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి. చాలా వరకు పెద్ద పెద్ద

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక


## ఎమ్మెల్యే "పాయం"ని మర్యాదపూర్వకంగా కలిసిన రైతులు, కాంగ్రెస్ నాయకులు

తొలిఅడుగు, బూర్గంపాడు, ఏప్రిల్ 18 :భద్రాద్రి జిల్లాకే తలమానికమైన సీతారామప్రాజెక్టు ద్వారా బూర్గంపహాడ్ మండల పరిధిలోని "దోమలవాగు"ను అనుసంధానంచేస్తూ మినీ రిజర్వాయర్ గా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా దోమలవాగు పరిధిలో నెలకొన్నటేకులచెరువు-లక్ష్మీపురం-సంజీవరెడ్డిపాలెం-బూర్గంపహాడ్-మోరంపల్లిబంజర-అంజనాపురం-నకిరిపేట-గోపాలపురం-పోలవరం-కొమ్ము నకిరిపేట-వేపలగడ్డపరిధిలోని సుమారు 1405 ఎకరాలగలవ్యవసాయ భూములకు లబ్ధిచేకూరుతుందని,రైతు కుటుంబాలు బాగుపడతాయని, మండల రైతాంగం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు విన్నవించగా...గౌరవ ఎమ్మెల్యే స్పందిస్తూ......రైతు బాగుంటూనేరాజ్యం బాగుంగుందని, అటువంటి రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడుందని, రైతులకు మేలు చేకూర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంఅహర్నిశలు కృషిచేస్తుందని,త్వరలోనేరైతులు కోరుకుంటున్న ఈ దోమలవాగు వద్ద మినీ రిజర్వాయర్'ను ఏర్పాటు చేసేలా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి రైతుల కోరిక తీరేలా కృషిచేస్తానని,అందుకు సంబంధించిన విధివిధానాలపై సంబధిత అధికారులతో మాట్లాడతానని రైతులకు హామీ ఇచ్చారు.



## పోలీస్ అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 18 : పోలీస్ అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు...అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి రూరల్ సీఐ కోరే కిషోర్ ఇల్లంతకుంట ఎస్ఐ రాజకుమార్ వీణవంక ఎస్ఐ తోట తిరుపతిని గార్లను మర్యాద పూర్వకంగా కలిసి వారికి స్వామి వారి ప్రసాదం మెమెంటో కళ్యాణం అక్షింతలు అందించి వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపినట్లు రామారావు పేర్కొన్నారు. అనంతరం రామారావు మాట్లాడుతూ, 13 రోజులపాటు సాగిన బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ అందించిన సేవలు అభినందనీయమని వారిని ఈ సందర్భంగా కలుసుకొని చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోధర్మకర్తలు.పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,కిషన్ రెడ్డి, ,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు, లావణ్య శ్రీనివాస్ ,నారాయణ రెడ్డి,రాజేందర్, మల్లేష్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.





## ముస్లింల పైన బీజేపీ కక్షసాధింపు చర్యలు




తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 18 :వక్స్ సవరణ చట్టం 2025ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని గజ్వేల్ పట్టణానికి చెందిన పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్స్ సవరణ చట్టం 2025ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు భారీగా ర్యాలీ నిర్వహించారు.ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు వక్స్ సవరణ చట్టం రద్దును కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. వక్స్ సవరణల పేరుతో ముస్లింల ఆస్తులను కబళించే దుర్మార్గపు చర్యలకు మోడీ సర్కార్ తెరలేపిందన్నారు.వక్స్ సవరణ చట్టంన్నీ రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.

## హామీలు ఎప్పుడు అమలు చేస్తారని అడిగితే

# లాఠీచార్జీ చేస్తారా




తొలిఅడుగు, రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18 :శుక్రవారం రోజున తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, నిజాంబాద్ జిల్లా భీంగల్ లో ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని నిలదీస్తే పోలీసులచే లాఠీ ఛార్జ్ చేయడం దురదృష్టమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజల పక్షాన నిలదీస్తే పోలీసులచే లాఠీ ఛార్జ్ చేయించడం చాలా దుర్మార్గమైన చర్యఅని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీల్లో ఒకటి అమలు కాకపోవడం దురదృష్టమని అన్నారు, అలాగే నిన్న గంభీరావుపేట్ మండల కేంద్రంలో ప్రోటో కాల్ పాటించలేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులను నిలదీస్తే కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని , ప్రజల పక్షాన అడుగుతుంటే దాడులు చేయడం కేసులు బనాయించడం పరిపాటిగా మారిందని అన్నారు .ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని దాడులు చేసినా బిఆర్ఎస్ పార్టీ భయపడే ప్రసక్తే లేదని తెలిపారు .బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం పార్టీ , కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతూ మీరు ఇచ్చిన హామీలను ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్ట శ్రీనివాస్,అనిల్,శ్రీకాంత్ గాజుల,మహేష్,ముజ్జు రాకేష్,శ్రీనివాసరావు, నరేష్,వెంకటేష్,రాజు,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను కలిసిసత్కరించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 18 : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఉమామహేశ్వర గార్డెన్స్ లో పుల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పుల్ల ఫ్యామిలీస్ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో కృతజ్ఞతలు తెలిపారు అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల క్రితం రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి మాదిగ జాతికి విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని ఊరు ఊరుణ వాడ వాడన తిరిగి సైకిల్ యాత్రల పాదయాత్రల రిలే నిరాహార దీక్షలు ఆమరణ దీక్షలు రైలు రోకోలు రాస్తారోకోలు అనేక అవమానాలు జరిగినప్పటికీ వెనకడుగు వెయ్యకుండా వారు చేస్తున్నటువంటి ఉద్యమాల ద్వారా మాదిగ జాతిని చైతన్యం చేసి అనేక ఉద్యమాలు చేశారు షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ విషయంలో గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అనేక అవమానాలు ఇబ్బందులు నిర్బంధాలు అనేక కేసులు జైల్లో పెట్టినప్పటికీ కూడా అధైర్య పడకుండా తన కుటుంబాన్ని సైతం విడిచిపెట్టి భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు తిరిగి మాదిగ జాతి ప్రజలను చైతన్యం చేసి షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పించి మెప్పించి రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపజేసిన ఘనత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకే దక్కిందన్నారు మాదిగ జాతి మొత్తం మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటారని షెడ్యూలు కులాల ఎస్సీ వర్గీకరణ తొలి ఫలితమే తమ కుటుంబానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు అవకాశం కల్పించారని వారికి తమ కుటుంబం ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు వికలాంగుల కోసం వితంతువుల కోసం చిన్న పిల్లలు గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న విషయాలను అప్పటి ముఖ్య మంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టించి చిన్నపిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్ చేపించి వితంతులకు వికలాంగులకు పెన్షన్స్ పెరుగుదల సౌకర్యం కల్పించిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
జనరల్ న్యూస్
శని వారం
19 - 04 - 2025


# అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోము

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 18 : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ గారి పైన మరియు లోక్ సభ ప్రధా ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ గార్ల పైన అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ SC సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ హెచ్చరించారు. ఈరోజు PCC అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు TPCC SC విభాగం రాష్ట్ర అధ్యక్షులు ప్రీతం గార్ల ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మోడీకి అమిత్ షా లకు మరియు బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. వెంటనే వారి పైన పెట్టిన అక్రమ కేసులను ఉపసంహ రించుకొని సోనియా గాంధీ గారి కుటుంబానికి మరియు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సోనియా గాంధీ గారికి మరియు రాహుల్ గాంధీగారికి అండగా కాంగ్రెస్ పార్టీతో పాటు ఈ దేశ ప్రజలంతా ఉన్నారని చెప్పేసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ సీనియర్ నాయకులు దాస అంజయ్య ,మార్క సతీష్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్లు ఉపాధ్యక్షులు పుట్ల ఏసు, కొత్తూరు నరహరి, సీనియర్ నాయకులు కోదాది రమేష్ మరియు జిల్లా కన్వీనర్లు పొన్నల రాజేష్ ,ముత్యాల యాదగిరి, బొడ్డు బాలరాజు, బయ్యారం యాదగిరి,పుట్ల ప్రసాద్ INTUC నాయకులు రవీందర్ గౌడ్,బాలరాజు, కనకయ్య, రామస్వామి , సామెల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఎడ్యుకేషన్ హబ్ లో... తొలగిన తాగునీటి సమస్య

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 18 :గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ లో గత కొన్ని నెలలుగా నెలకొన్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గత రెండేళ్లుగా ఎడ్యుకేషన్ హబ్ లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన బాలికల విద్యాసౌదంలో వివిధ కళాశాలలు, వసతి గృహాలు కొనసాగుతుండగా, నీటి సమస్య తీవ్ర రూపం దాల్చగా స్పందించే వారు కరువయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఎడ్యుకేషన్ హబ్ యాజమాన్యం తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను మూడు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన శుక్రవారం బాలికల ఎడ్యుకేషన్ హబ్ ప్రాంతంలో రెండు బోర్లు వేయించారు. ఈ క్రమంలో బోర్ల నుండి పుష్కలంగా నీరు రావడంతో విద్యార్థులు, ఎడ్యుకేషన్ హబ్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహారెడ్డి, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, సుఖేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గుంటూకు శ్రీనివాస్, శివారెడ్డి, జహీర్, అస్గర్, జంగం రమేష్ గౌడ్, నేత నాగరాజు, డప్పు గణేష్, చెప్యాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి/ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 18 : పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపీఎస్., అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 20-04-2025 నుండి ప్రారంభంయగు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) పదవ తరగతి/ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న (09) కేంద్రల వద్ద BNSS 163 సెక్షన్ విదించనైనది, తేది 20-04-2025 నుండి 26-04-2025 వరకు ఉదయం 0700 నుండి సాయంత్రం 7:00 గంటల వరకు అమల్లో వున్నది. మరియు పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని మరియు పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగింది. పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ చేయలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ మేడమ్ గారు సూచించారు.



# రేపు జరిగే ఐద్వా బహిరంగ సభను జయప్రదం చేయండి




తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 18 :ఐద్వా మహిళా సంఘం జనగాపట్టణ అధ్యక్ష కార్యదర్శులు. జనగామ .పూలే అంబేద్కర్ వ్యాధిలో మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర రేపు జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ దగ్గర ఉదయం 11:00 గంటలకు బహిరంగ సభ ఉంటుంది ఈ సభకు రాష్ట్ర బస్సు యాత్రలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లు లక్ష్మి అరుణ జ్యోతి ఆశాలత బుగ్గ పెట్టి సరళ మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు హాజరవుతున్నారు కావున జనగామ పట్టణ మహిళలు హాజరుకావాలని ఐద్వా జనగామ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పందిళ్ళ కళ్యాణి బండ రమాదేవి ఒక ప్రకటనలో కోరారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి గురించి స్త్రీల సమాన హక్కుల గురించి పొందుపరిచిన మహోన్నతమైన వ్యక్తి స్త్రీ విద్యమంత్రాలు అయితే కుటుంబమంతా విజ్ఞానవంతురాలుగా మారుతారని మారుతారని పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు వ్రాశారని అన్నారు రేపు మహిళా హక్కుల పరిరక్షణ బస్సు యాత్ర జనగా పట్టణానికి చేరుకుంటుంది బస్సు యాత్ర ప్రధాన డిమాండ్లతో బాలికలు మహిళలపై జరుగుతున్న హింసను లైంగిక వేధింపులను అరికట్టి మహిళలకు భద్రత కల్పించాలి పని ప్రదేశంలో కాలేజీలలో లైంగిక వేధింపులు నిరోధక చట్టాన్ని ఏర్పాటు చేయాలి గంజాయి మద్యపానం బెల్ట్ షాపులు మారక ద్రవ్యాలు విక్రయాలు చేయకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి 14 రకాల వస్తువులను పంపిణీ చేయాలి నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి అనే డిమాండ్లతో ఈ బస్సు యాత్ర రాష్ట్రమంతా తిరుగుతుంది ఇందులో భాగంగా జనగామ పట్టణానికి రేపు 11 గంటలకు నెహ్రూ పార్కు దగ్గర భారీ బహిరంగ సభ జరుగుతా ఉంది ఈ సభకు అన్ని వర్గాల మహిళలు ప్రజలు వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 18 :చిన్నకోడూరు మండల పరిధిలోని అల్లీపూర్ తన సొంత గ్రామంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరి కృష్ణ గారి సహకారం తో చిన్నకోడూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామస్తుల తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నాడు గాంధీ గారు కళలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాధించడమే కాంగ్రెస్ లక్ష్మనీ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో గ్రామాల అభివృద్దే లక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నరన్నారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంధబోయిన పరశురాం, అల్లిపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసం రాజు,ఉపాధ్యక్షులు మహంకాళి యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఇరుమల్ల ముత్యం, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లింగంపల్లి మహేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ద్యగల భూమయ్య, నాయకులు పిల్లి బాబు, కోడేల నాగరాజ్, శానకొండ రాజు, మంకాళి మల్లేశం,కప్పర బాపురెడ్డి, గ్రామపెద్ద మనషులు రాజిరెడ్డి, కొండయ్య,కరుణాకర్ రెడ్డి, గోవిందరం బాలయ్య, బాల్ రెడ్డి, రాజిరెడ్డి, మీసం రాములు, అడప రాజు,తదితరులు పాల్గొన్నారు



# మానవత్వం చాటుతున్న అమృత హస్తం ట్రస్ట్

తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 18: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వాగు మల్లారం గ్రామంలో పాయం జోషిత వయస్సు 4సం.రాలు.తండ్రి పేరు పాయం అశోక్ ప్రైవేట్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. పాపకు పుట్టినప్పటి నుంచి తలలో రక్తసరఫరా సరిగ్గా అవ్వకపోవడంతో మెదడకు ఆక్సిజన్ సరిగ్గా సరఫరా అవ్వడం లేదు. నరాలు బలహీనంగా ఉన్నాయి. దీని వల్ల మాటలు కూడా రావడం లేదు. ఈ విషయం తెలుసుకున్న అమృత హస్తం ట్రస్ట్ పాపకు మేమున్నాము అంటూ విశాల హృదయంతో వైద్య ఖర్చుల నిమిత్తం అమృత హస్తం ట్రస్ట్ నుండి 3000రూపాయలు అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్నారు అనేదే వీరికి సంకేతం సహాయం గుమ్మం చేరుతుంది. హంగు ఆర్భాటాలు లేకుండా ప్రచారానికి దూరంగా వీరు అనేక కుటుంబాలకు సహాయ సహకారాలు చేస్తున్నారు. ఇలాంటి సహాయం చేస్తున్న అమృత హస్తం ట్రస్ట్ సభ్యులందరికీ పాప తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వల్లభనేని రమణ, దాట్ల వంశీ, కాటిబోయిన నర్సింహారావు, మందపాటి మురళీ మోహన్ రాజు, ఎనిక రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# జనగామ అమ్మ ఫౌండేషన్ జిల్లా ఆస్పత్రిలో రక్తదానం

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 18 జనగామ అమ్మ ఫౌండేషన్ పిలుపుమేరకు జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా కొత్తపల్లి సంతోష్ రక్తదానం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు మాట్లాడుతూ జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్తనిధి ఏర్పాట లక్ష్యంగా జనగామ జిల్లా ఆసుపత్రిలో మరియు మాతా శిశు ఆసుపత్రిలో యాక్సిడెంట్ అత్యవసర ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం ఉంటుంది జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఒక్కరు రక్తదానం చేయవలసిందిగా పిలుపుమేరకు ఈరోజు కొత్తపల్లి సంతోష్ రక్తదానం చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారు ప్రతి ఒక్కరు రక్తదానం చేయవలసిందిగా కోరుతూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవలసిందిగా ప్రజలకు యువతకు పిలుపునిచ్చారుఈ సేవా కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది ప్రవీణ్ పూర్ణచందర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు



# ఐక్యంగా ముందుకు సాగుతున్న ఆదివాసీలు మనుషులు కురవాలి... మనసులు తడవాలి మానవత్వం మొలకెత్తాలి

తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 18:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వాగు మల్లారం గ్రామంలో పాయం జోషిత వయస్సు 4సం.రాలు.తండ్రి పేరు పాయం అశోక్ ప్రైవేట్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. పాపకు పుట్టినప్పటి నుంచి తలలో రక్తసరఫరా సరిగ్గా అవ్వకపోవడంతో మెదడకు ఆక్సిజన్ సరిగ్గా సరఫరా అవ్వడం లేదు. నరాలు బలహీనంగా ఉన్నాయి. దీని వల్ల మాటలు కూడా రావడం లేదు. ఈ విషయం తెలుసుకున్న మణుగూరు ఆదివాసి జేఏసీ వైద్య ఖర్చుల నిమిత్తం మణుగూరు ఆదివాసి జెఎసి తరుపున 6700 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.జీవితంలో మంచితనం కరువైపోతున్న రోజులివి.లోకంలో మంచి చెబితే ఎవ్వరికి రుచించడం లేదు. అటువంటి సమయంలో ఆదివాసులు చైతన్యం అవుతూ ఎవ్వరికి ఆపద వచ్చిన అందరు కలిసి సహాయం చేసుకుంటున్నారు.వర్షాభావం వల్ల ఎర్పడే కరువు కాలంలో చెట్టు గుణం అంతరించిపోతుంది. నీటి చెమ్మ లేక చెట్టు చిగురించే గుణాన్ని పుష్పించే స్వభావాన్ని కోల్పోతుంది. మనుషులు కూడా అంతే. కరువు కాలంలో మనిషి అంతరించిపోతాడు. తోటి వారిపై ప్రేమ స్వభావం లేకుంటే మనసులోని మంచితనం ఎండిపోతుంది. మనిషితనం చచ్చిపోతుంది. అందుకే మనుషులు కురవాలి మనసులు ప్రేమతో తడవాలి. అప్పుడే మనుషులు చిగురిస్తారు మానవత్వంతో మొలకెత్తుతారు. మంచితనంతో వికసిస్తారు అనే నమ్మకంతో ఎవ్వరికి ఆపద వచ్చిన కుటుంబంలో ఒక్కరిగా భావించి వారికీ వారే సహాయం చేసుకుంటున్నారు. మేము అందరం ఒక్కటే అనే నినాదంతొ మణుగూరు ఆదివాసీ జేఏసీ ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో మణుగూరు ఆదివాసి జేఏసీ ప్రెసిడెంట్ సోడే రవికుమార్ దొర, జోగా సురేంద్ర ప్రసాద్, ఇర్ప రవికుమార్, గనిబోయిన ముత్తయ్య, బండారి కృష్ణ, కాటిబోయిన నరసింహారావు పాల్గొన్నారు.



# SC వర్గీకరణ తో మాదిగల హృదయాల్లో నిలిచిపోయిన సీఎం రేవంత్ రెడ్డి :కొమ్ము విజయ్ కుమార్

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 18 : షెడ్యూల్డ్ కులాల వర్గీకరణతో మాదిగల హృదయాల్లో CM రేవంత్ రెడ్డి గారు నాయకులు మైనంపల్లి హనుమంతరావు గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర SC సెల్ అధ్యక్షులు నాగరి గారి ప్రీతం




చిరకాలం నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ SC సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి CM రేవంత్ రెడ్డి మరియు మందకృష్ణ మాదిగ అన్నగారి చిత్ర పటాలకు పాలభిషేకం చేసారు. ఈ నెల 14 నుంచి వర్గీకరణ ను అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటి రాష్ట్రంగా నిలవడం గర్వకారణం. ఈ సందర్భంగా మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారు కొండా సురేఖ గారు పొన్నం ప్రభాకర్ గారు సీనియర్ గార్ల సేవలు మరువలేనని గుర్తు చేసారు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ నరహరి గారు, పుట్ల యేసు గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం గారు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి గారు రాష్ట్ర నాయకులు మార్క సతీష్ గారు దాస అంజయ్య గారు మరియు SC సెల్ జిల్లా కన్వీనర్లు పుట్ల ప్రసాదుగారు పొన్నాల రాజేష్ గారు, బయ్యారం యాదగిరి, కనకయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం - 2025 అవగాహన కార్యక్రమం






తొలిఅడుగు, మణుగూరు ఏప్రిల్ 18: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ జీవిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు. ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ఈ రోజున గుడ్ ఫ్రైడే భూభారతి అవగాహన సదస్సును రైతుల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమని, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ చెప్పిన సూచనలు రైతులకి ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం వలన అనేక మంది రైతులు ఇబ్బంది పాలయ్యారని రైతుల సమస్యలు పరిష్కరించుకోవడానికి మనం చక్కటి భూభారతి చట్టాన్ని ఆవిష్కరించామని, రైతులు వారి భూమిని నమ్ముకొని భూమి వల్ల ఇబ్బందులు పడుతున్న వాళ్ళకి ఈ భూభారతి చట్టం వరంలాగా మారుతుందని ఈ చట్టాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. దీన్ని భూసమస్యలతో బాధ పడుతున్నటువటి ప్రతి రైతుకి కూడా ఈ భూభారతి చట్టం వారి అనుకూలమైనటువంటి చట్టం. అందరికీ ఆమోగ్యమైన టువంటి చట్టం కాబట్టి ఇది అన్ని విధాలుగా ప్రభుత్వం ఆలోచించి మేధావుల ఆలోచనలతో వారి సూచనలు తీసుకొని అన్ని వర్గాల వారి దరఖాస్తులు తీసుకొని అన్ని రకాలుగా పరిశీలించి మరి ఈ భూభారతి చట్టాన్ని ప్రారంభించారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఆనందంగా ఉందని దీన్ని రైతాంగం భూమిని నమ్ముకున్నటువంటి ప్రజలందరూ కూడా ఈ చట్టం ద్వారా వారి యొక్క సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి ఒక చక్కటి వేదికగా భూభారతి చట్టం ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం పినపాక మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన 42 కుటుంబాలు పోడు భూముల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ కి, ఎమ్మెల్యే పాయంకి వినతి పత్రాలు అందజేశారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమానికి అగ్రికల్చర్ ADO తాతారావు, పినపాక ఎమ్మార్వో నరేష్, MPDO, ప్రభుత్వ అధికారులు, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక